సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శుక్రవారం, జూలై 12, 2024



# హుండీలకు గండి!

## గుంజేడు ఆలయంలో దోపిడీకి పాల్పడుతున్న ఈవో, ప్రధాన పూజారి

- గుడిలో సీసీ కెమెరాలు ఉన్నా పూజారి ఇంట్లోనే హుండీల నిల్వ
- హుండీ నుంచి నగదు, బంగారం, వెండి చోరీ
- యథావిధిగా సీల్ వేసి తాళం వేస్తున్న అక్రమార్కులు
- కాపలాకాస్తున్న గుమస్తా వెంకట్‌రెడ్డి
- ఆదివాసీ సంస్కృతికి విరుద్ధంగా హలాల్ కు ప్రోత్సాహం
- హలాల్ నిర్వాహకుల నుంచి ఏడాదికి రూ.70 వేల దొడ్డిదారిన వసూలు
- కోళ్లు అమ్మకదారుల నుంచి రూ.50 వేల అనధికార వసూలు
- కోళ్లను నీళ్లోల ముంచి కట్ చేసి ఇచ్చే వారి వద్ద నుంచీ రూ.50 వేలు
- అమ్మవారి వస్త్రాలు టెండర్ లేకుండా రూ.20 వేలకు అమ్మకం
- కొబ్బరికాయ రూ.50, పూజాసామగ్రి అధిక ధరలకు అమ్మకం

# డీజీపీగా జితేందర్ బాధ్యతలు

## ప్రస్తుత డీజీపీ రవిగుప్తా హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ

### మరో 15 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులు బదిలీలు



తెలంగాణ ప్రభ (హైదరాబాద్) : రాష్ట్ర నూతన డీజీపీగా హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్ నియమితులయ్యారు. ఆయనకు డీజీపీ (హెచ్ఓపీఎఫ్) పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత డీజీపీ రవి గుప్తా హోంశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన డీజీపీ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమై బాధ్యతలు స్వీకరించారు. అలాగే మరో 15 మంది సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. వారిలో రాచకొండ కొత్త కమిషనర్ గా సుధీర్ బాబు నియమితులయ్యారు. శాంతి భద్రతల అదనపు డీజీపీగా మహేష్ భగవత్, హోంగార్డ్స్ అదనపు డీజీపీగా స్వాతి లక్రా, టీడీఎస్పీ అదనపు డీజీపీగా సంజయ్ కుమార్ జైన్, గ్రేహౌండ్స్ అదనపు డీజీపీగా స్టీఫెన్ రవీంద్ర, ఏసీబీ డైరెక్టర్ గా తరుణ్ జోషి. మల్టీ జోన్ ఒన్ ఐజీగా చంద్రశేఖర్ రెడ్డి, రైల్వే - రోడ్ సేఫ్టీ ఐజీగా రమేష్ నాయుడు, మల్టీ జోన్ 2 ఐజీగా సత్యనారాయణ, హైదరాబాద్ సీఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీగా రక్షితమూర్తి, మెదక్ ఎస్పీగా డి. ఉదయ్ కుమార్ రెడ్డి, వనపర్తి ఎస్పీగా గిరిధర్, హైదరాబాద్ ఈస్ట్ జోన్ డీసీపీగా బాలస్వామి, హైదరాబాద్ సౌట్ వెస్ట్ జోన్ డీసీపీగా చంద్రమోహన్ బదిలీ అయ్యారు.

# హుండీలకు గండి!

## గుంజేడు ఆలయంలో దోపిడీకి పాల్పడుతున్న ఈవో, ప్రధాన పూజారి

**తెలంగాణ ప్రభ, వరంగల్ :** గుంజేడు ముసలమ్మ ఆలయంలో ఈవో భిక్షమాచారి, ప్రధాన పూజారి నర్సయ్యల అవినీతి, అక్రమ లీలలు దేదివ్యమానంగా వెలుగొందుతోంది. వారి అక్రమార్జనకు ఇదీ అదీ అనీ కాకుండా అన్నింటా తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారు.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలోని ముసలమ్మ ఆలయంలో ఈవో, ప్రధాన పూజారిలు హుండీలను కూడా హాంఫట్ అని మింగేస్తున్నారు. వీరి దోపిడీ ఒక్క హుండీకే పరిమితం కాకుండా కోళ్ల దగ్గరి నుంచి అమ్మవారి వస్త్రాల దాకా ప్రతి దాంట్లో అవినీతి వాసన గుప్పుమంటున్నది. అనధికార టెండర్ ద్వారా లక్షలాది రూపాయలు కొల్లగొడుతున్నారు.

**హుండీలకు గండి..**

ముసలమ్మ ఆలయం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుంది. సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే హుండీలను నిల్వ చేయాల్సి ఉంటుంది. కానీ, ఈవో, ప్రధాన పూజారిలు ఇద్దరు కుమ్మక్కై హుండీలను ప్రధాన పూజారి నర్సయ్య ఇంటికి తీసుకెళ్లి భద్రపరుస్తున్నారు. ఇదే అదునుగా భావించిన భిక్షమాచారి, నర్సయ్యలు హుండీలో విలువైన బంగారం, వెండి, పెద్ద నోట్ల నగదును తీసి యథావిధిగా సీల్ వేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా హుండీలను ప్రధాన పూజారి ఇంట్లోకి తీసుకెళ్లడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగానికి అంతా గుమస్తాగా వ్యవహరిస్తున్న వెంకట్ రెడ్డి కాపాలాగా ఉంటున్నారు.



**ఆదివాసీ సంస్కృతికి విరుద్ధంగా హలాల్..**

గుంజేడు ముసలమ్మ ఆలయానికి శుక్ర, ఆది, బుధవారాల్లో భారీ ఎత్తున భక్తులు వస్తుంటారు. అత్యధికంగా భక్తులు కోళ్లు, మేకలు, గొర్రెలను దేవతకు బలిస్తుంటారు. ఇక్కడ ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల మేరకు పూజ వ్యవహారాలు నిర్వహిస్తారు. కానీ, ప్రధాన పూజారి తన కాసుల కక్కుర్తికి ఆదివాసీ సంస్కృతికి మంగళం పాడారు. గాంధీనగర్ కు చెందిన ముస్లింలు హలాల్ చేసుకునేందుకు రూ.70 వేలు తీసుకుని అనుమతి ఇచ్చారు. అవినీతికి కక్కుర్తి పడి సాంప్రదాయాలకు తిలోదకాలు ఇవ్వడంపై ఆదివాసీ సంఘాలు మండి పడుతున్నాయి.

**అనధికారిక వసూళ్లు..**

దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో టెండర్లు నిర్వహిస్తూ ఉంటారు. కానీ, జంతు బలి, దేవత వస్త్రాలు వంటివి టెండర్లు నిర్వహించరు. దేవాలయం చుట్టూ నిర్వహించే ఈ వ్యాపారాలను అడ్డం పెట్టుకుని ఈవో భిక్షమాచారి, ప్రధాన పూజారి నర్సయ్యలు అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నారు. హలాల్ పేరిట మండలంలోని గాంధీనగర్ కు చెందిన ముస్లింలకు రూ.70 వేలకు అనధికారికంగా టెండర్ కేటాయించారు. ఏడాది పాటు ఈ టెండర్ చెల్లుబాటు కానుంది. ముస్లింలు ఒక్కో గొర్రెకు రూ.1000 వసూలు చేస్తున్నారు. కోళ్లు అమ్మకం దారుల నుంచి రూ.50 వేలను దొడ్డిదారిన వసూలు చేస్తున్నారు. ఇదే కోళ్లను నీళ్లలో ముంచి కోసి ఇచ్చే వారి నుంచి కూడా మరో రూ.50 వేలు తీసుకుంటున్నారు. భక్తులు దేవతకు సమర్పించే చీరలు, వస్త్రాలను రూ.20 వేలకు అనధికారిక టెండర్ ద్వారా అమ్ముకుంటున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నాసిరకంగా కొబ్బరికాయలు..**

ఆలయ ఆవరణలో టెండర్ ద్వారా కొబ్బరికాయలు అమ్మే హక్కును ఈవో, ప్రధాన పూజారిల బినామీ దక్కించుకున్నారు. వీరిద్దరి అండ, బినామీ కావడంతో నాసిరకం కొబ్బరికాయలను వారి ఇష్టారీతిన అమ్ముతున్నారు. అదీ కూడా రూ.30 అమ్మాల్సిన కొబ్బరి కాయను రూ.50 లతో అధిక ధరకు విక్రయిస్తున్నారు. పూజా సామాగ్రిని అధిక ధరకు అమ్ముతూ.. అందిన కాడికి దోచుకుంటున్నారు.




## చెక్కు పంపిణీ అందజేత

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కులాంతర వివాహం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న జంటకు కులాంతర వివాహ ప్రోత్సాహకం కింద మంజూరైన 2.50 లక్షల రూపాయల చెక్కును గురువారం తన కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్ కులాంతర వివాహం చేసుకున్న జంటకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూఓ కె శ్రీకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా రోహిత్ బర్త్ డే వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ కుమారుడు యంగ్ డైనమిక్ లీడర్ కాసుల రోహిత్ జన్మదిన వేడుకలు హంగర్గ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువకులు అందరూ కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు హెచ్. సందీప్, పంజ సాయిలు, అంబయ్య, సందీప్, శివ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా బండి జన్మదిన వేడుకలు

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యకర్తలు నాయకులందరూ బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కాసుగంటి రాజు, బీజేవైఎం జిల్లా సెక్రటరీ చిందం నరేష్, సీనియర్ నాయకులు ఆసాని రామలింగారెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు సిరిసిల్ల వంశీ, జిందం సంతోష్ ,తిరుపతి రెడ్డి, కందుకూరి మహేష్, మధు, వంగా రాజు, శ్రీనివాస్, రాజు, ప్రభాకర్, సందీప్, గుగ్గిల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన జువ్వాడి కృష్ణారావు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 23వ వార్డులో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు ఇతర మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని, అలాంటప్పుడే మొక్కలు పెరిగి వృక్షాలు అవుతాయని ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుందని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పుప్పాల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, సంఘ లింగం, గుండోజి శ్రీనివాస్, ఆడెపు మధు, మోర్గాడ్ లక్ష్మీనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానందచారి, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, ఎంబేరి సత్యనారాయణ, చింత రూపలత అశోక్, తెడ్డు విజయ్, బొల్లె నర్సయ్య, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన ఎస్సై కిరణ్ కుమార్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ చట్టాల గురించి, సైబర్ క్రైమ్ గురించి యువతకు ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్ని రకాల ఉపయోగాలున్నాయో, ప్రజలకు క్లుప్తంగా వివరించారు. గంజాయి మాదకద్రవ్యాల వినియోగం గురించి ప్రజలకు అనేక రకాలైన వాస్తవాలను తెలియజేశారు. రోడ్డు సేఫ్టీ గురించి, షీ టీం గురించి, డయల్ 100 గురించి మహిళలకు విద్యార్థినీలకు ఎలా వినియోగించుకోవాలో క్లుప్తంగా ప్రజలకు అవగాహన కల్పించారు.

## యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదానం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** కరీంనగర్ ఎంపీ కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ప్రాంతీయ దేశాలలో బిజెపి యువమోర్చా పట్టణ అధ్యక్షుడు వంగ అనిల్ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజుగౌడ్, భాస్కర్, బీజేవైఎం నాయకులు రాకేష్ రాజు జాగిరి చంద్రశేఖర్, ప్రశాంత్, సైదీప్, సన్నీ, అజయ్ పాల్గొన్నారు.




## డీఎస్సీ వాయిదా వేయాలని నిరసన

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గురువారం పాత బస్టాండ్ లోని నేతన్న విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి నిరుద్యోగుల అభ్యర్థనలు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఒగ్గు అరవింద్, కోడం వెంకటేష్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## అద్దె బస్సుల డ్రైవర్లుగా పనిచేస్తున్న వారందరికీ

# ఆర్‌టీసీలో ప్రాధాన్యత కల్పించాలి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఆర్టీసీలో ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా ఆర్టీసీలో మేము ప్రైవేట్ బస్సు డ్రైవర్లుగా దాదాపుగా 10 నుంచి 15 సంవత్సరాల నుంచి ఆర్టీసీని నమ్ముకొని ప్రైవేటు ఆర్టీసీ బస్సుల పైన విధులు నిర్వహిస్తున్న వారందరికీ మొదటి ప్రాధాన్యత ఇవాలలని జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాము చాలా రోజుల నుంచి ఆర్టీసీ బస్సులు నడపడంతో ఆర్టీసీ బస్సుల పైన మాకు సరైన అవగాహన ఉందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా మా ప్రాణాలు లెక్క చేయకుండా ఆర్టీసీ బస్సు లు నడిపిస్తూ ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడంలో మా ప్రైవేట్ డ్రైవర్లు కీలక పాత్ర వహించారన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా తాము ఆర్టీసీని నమ్ముకునే ఉన్నామన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినప్పటికీ ప్రయాణికుల రద్దీ పెరగడంతో తీవ్ర ఇబ్బందులు కలిగినప్పటికీ మేము వెనుకడుగు వేయలేదని గతం కంటే రెట్టింపు ప్రజలు బస్సుల్లో ప్రయాణించినప్పటికీ



మేము అప్రమత్తంగా బస్సులు నడిపి వారి గమ్యస్థానాలకు చేర్చడంలో మా కృషి చాలా ఉందని మా ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణకు మారుపేరు మాపై అధికారులు సూచించిన మేరకు దాన్ని తూచా తప్పకుండా పాటించి ఆర్టీసీ లాభాల్లోకి రావడానికి మా డ్రైవర్ల కృషి చాలా ఉందని ఇలా చెప్పుకుంటూ పోతే ఆర్.టీ.సి మా సేవలు చాలా ఉన్నాయని మాకు వచ్చే జీతం ఒక్కటే ప్రైవేట్ ఓనర్ల ద్వారా వస్తుంది కానీ మా జీవితం మొత్తం ఆర్టీసీతోనే ముడిపడి ఉందని దయచేసి ఇన్ని సంవత్సరాల నుండి చేస్తున్న కృషిని దృష్టి సారించి మాకు ఇప్పుడు ఇచ్చే ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనాత్ సంబంధిత అధికారులను కోరుట్ల ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ తరఫున విజ్ఞప్తి చేశారు.



## చెరుకుపల్లికి ఘన నివాళి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో జీడిమెట్ల డివిజన్ కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 33 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రారెడ్డి ఆశయాలను తన తనయుడు భరతసింహారెడ్డి కొనసాగిస్తూ ఆయన మార్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్న భరతసింహారెడ్డికి అభినందనలు తెలిపారు. ఆయన జ్ఞాపకార్థంగా బెంచీలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్ మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, రావుల శేషగిరి, శేకర్ యాదవ్, సుధా, సిద్దిరెడ్డి, పరశురామ్, వెంకటేశ్వరరెడ్డి, వెంకట్‌రెడ్డి, నరసింహారెడ్డి, డి చక్రి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, సాయిలు, శ్రీను ముదిరాజ్, నందుగౌడ్, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కూన మహేష్ గౌడ్, నాగదీప్‌గౌడ్, మానస్‌గౌడ్, నాగరాజు, మహేష్, శ్రవణ్, వర్మ, వినోద్, రాజ్ కుమార్, ఈశ్వర్, శ్యామ్, శివ, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు మృతికి కారణమైన కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** కబ్జాదారుల ఇబ్బందులు తట్టుకోలేక ఇంటి నుండి వెళ్లిపోయిన కొడుకు ఆ వార్త విని తండ్రి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన తీవ్రంగా కలిచి వేసిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపుర ల్యాండ్ మార్క్ యాజమాన్యం దుర్మార్గానికి ఓ రైతు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. బౌరంపేటలోని దొంతి రెడ్డి కి చెందిన భూమిని ఆక్రమించుకోవాలని సుమారు సంవత్సరం నుండి ప్రయత్నిస్తున్నారని ఆ రైతు అమ్మను అని అనడంతో గతంలో రెండుసార్లు కొంత మందితో బెదిరించి దాడి చేశానన్నారు. ఈ విషయంపై కేసు న మోద యింద ని కోర్టు కూడా బాధితుని అనుకూలంగా తీర్పు ఇచ్చిన త్రిపురా యజమాన్యం ఇతర మార్గాలను ఎంచుకొని రైతు మాధవరెడ్డిని అనేక ఇబ్బందులు పెట్టడం వల్ల తాను ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని అన్నారు. కబ్జాదారులకు కేసులకు భయపడకుండా ఇంత దౌర్జన్యానికి దిగడం అన్యాయమని వారి వల్లనే మాధవరెడ్డి తండ్రి చనిపోయాడని ఇప్పటికైనా పోలీసులు వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ ఆ కుటుంబానికి మేము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఆంజనేయులు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.




## కన్నుల పండువగా బోనాలు



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలో రాంనగర్ లోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుంచి బోనాలు తీసుకొని ఊళ్ళో పోచమ్మ మహాలక్ష్మి ఐజతల పోచమ్మ అమ్మవార్లకు సమర్పించారు. గంగపుత్ర సంఘం రామ్ నగర్ ఆధ్వర్యంలో గంగపుత్రులు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ మాడవేనీ నరేష్ బిజెపి ఫ్లోర్ లీడర్ గంగపుత్ర సంఘం గౌరవ అధ్యక్షులు గంగపుత్ర సంఘ అధ్యక్షులు మాడవేనీ సురేష్, కార్యదర్శి గడ్డం అశోక్, ఎల్ల నర్సయ్య ప్రధాన కార్యదర్శి తోకల శ్రీను, సహాయ కార్యదర్శి కొండయ్య కోలకాని, గొప్పల రాజు , రైటర్ దేశవెని ప్రశాంత్ కమిటీ ఎన్నారై సెల్ బీజేపీ తెలంగాణ సభ్యుడు ఆర్మూర్ వినోద్, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షురాలు స్వప్న, గంగపుత్ర సంఘం మహిళలు పుష్పలత, నీలరాణి, దేశవెని లత, మహిళలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ రావు కోరారు. కోరుట్లలో గురువారం ఆయన మాట్లాడుతూ వానాకాలంలో మలేరియా, ఫైలేరియా, అతిసారా, మెదడువాపు, డెంగీ, చికెన్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్ట వచ్చన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. మురుగు కాల్వలను శుభ్రపర్చాలని, ప్లాస్టిక్ ను నిరోధించాలని, బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని చెప్పారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.



## పీహెచ్‌సీ దౌల్తాబాద్ పల్వనూరులో హెల్త్‌క్యాంప్

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్ ) :** హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ పల్వనూరు గ్రామాలలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించి గ్రామస్తుల ఆరోగ్యాన్ని పరిశీలించి గ్రామస్తులకు మందుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఈమా బిందు మాట్లాడుతూ గ్రామస్తులు రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వర్షాకాలంలో వైరల్ ఫీవర్ వస్తాయని అందుకు గాను గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని తాగునీటి సరఫర, గుంతలు ఉన్నచో వాటిని కూల్చుకోవాలని వారు సూచించారు అంతేకాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ లాంటివి వేసుకునేలా చూడాలని ఆమె అన్నారు లేని పక్షంలో దోమ కాటుకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి విశ్వజిరాలు వచ్చే అవకాశాలు ఉంటాయని అని అన్నారు గ్రామస్తులకు అవగాహన కల్పించి వారికి సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏమైనా బలమని వారితో పాటు గ్రామస్తులు ఆవుల మల్లేశం, బాలయ్య, సంజీవ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# అందరి కళ్లూ జాన్వీపైనే..

అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీ-వెడ్డింగ్ మెహందీ వేడుకలో జాన్వీ కపూర్ షో-స్టాపింగ్ ట్రెడిషనల్ లుక్‌తో అందరి దృష్టినీ ఆకట్టుకుంది. నీలం, మల్టీకలర్ లెహెంగాతో గుజరాతీ స్టైల్ మిర్రర్ వర్క్‌లతో చేసిన ఎంబ్రాయిడరీ డ్రెస్ లో మెరిసి పోయింది. పార్టీలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచింది జాన్వీ.